విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 16 ఆగస్టు 2024 8 పేజీలు

రెండు నెలల్లోనే గాడిలో పాలన

అన్నా క్యాంటీన్ పునఃప్రారంభంలో ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్రంలో ఏకైక అన్న క్యాంటీన్ ను గుడివాడలో పునః ప్రారంభించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. అయోమయ స్థితిలో ఉన్న రాష్ట్రాన్ని రెండు నెలల్లోనే సీఎం చంద్రన్న, పవన్‌కల్యాణ్‌లు గాడిలో పెట్టి, ప్రగతి పథంలో నడిపిస్తునరన్నారని ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. గుడివాడలో పండగ వాతా వరణంలో జరిగిన అన్న క్యాంటీన్ పునః ప్రారంభోత్సవ వేడుకలు గుడివాడలో జరగడం గొప్ప విషయమని ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు అన్నారు. గురువారం స్థానిక తుమ్మల రాంబాబు పార్కులో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్ సియం నారా చంద్రబాబు,భువనేశ్వరి దంపతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ఎన్డీఏ కూటమీ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సిఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. విజ్ఞాన ఖనిలాంటి చంద్రబాబుతో కాసేపు ఉంటే ఎంతో జ్ఞానం వస్తుందన్నారు.అన్న ఎన్‌టిఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తే, నేడు ఐదు రూపాయలకు అన్నం పెట్టిన వ్యక్తి -మిగతా 2 లో ...

అభివృద్ధి, సంక్షేమానికి యాక్షన్ ప్లాన్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్‌ను తయారు చేస్తున్నారని రాష్ట్ర మానవ వనరులు. ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా మంత్రి నారా లోకేష్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. పోలీస్ పేరేడ్‌ను పరిశీలించి, పోలీస్, ఎన్‌సీసీ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. మంత్రి నారా లోకేష్ స్వాతంత్ర్య దినోత్సవ సందేశం అందిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం తెలుగు నేల ఎన్నో త్యాగాలు చేసిందన్నారు. గుంటూరు జిల్లా పెదనందిపాడులో సహాయనిరాకరణ ఉద్యమం, సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా గుంటూరు, తెనాలి పట్టణాల్లో ఆందోళనలు, క్విట్ ఇండియా మూమెంట్‌లో తెనాలికి చెందిన ఏడుగురు ప్రాణ త్యాగాలు చేశారన్నారు. దేశమంటే భక్తి, ఉపాధ్యాయులంటే -మిగతా 2 లో ...

రాజ్యాంగ పరిరక్షణకు కంకణబద్ధులం కావాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: మోదీ సారధ్యంలో ఎన్డీఏ గొడుగు కింద దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద ఫాసిస్టు పాలనా విధానాల అడకత్తెరలో నలిగిపోతున్న భారత రాజ్యాంగాన్ని, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశ పౌరులంతా కంకణబద్ధులు కావాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్.కోటేశ్వరరావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీపట్నం సీపీఐ, ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ఆయన జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు జి.రాము, షేక్. సుభానీ, నాగరాజు, జి.శ్రీనివాసరావు, టి.సుబ్బారావు, నరసింహారావు, తిరుపతిరావు, దర్గమ్మ షేక్ అజీమ్, మోకానిక్ రాజు, మోమన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో కార్మికుల పాత్ర మరువలేనిది

ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కార్మికుల పాత్ర మరువలేనిదని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుంటూరు మస్తాన్ దర్గా సెంటర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం స్టాండ్ అధ్యక్షులు ముస్తఫా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమంలో నాయకత్వం ఇచ్చేటువంటి అన్ని రకాల -మిగతా 2 లో ...

వికసిత్ భారత్‌లో మహిళలకు రక్షణ కరువు

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: బీజేపీ ప్రచారం చేస్తున్న వికసిత్ భారత్‌లో మహిళలకురక్షణ కరువైయిందని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వస్త్రలత ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు చీపిళ్ళ సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శంకర్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు రక్షణ లేని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్‌లో మరో నిర్భయ వైద్య విద్యార్థినిపై సెమినార్ హాల్ లో అఘాయిత్యం జరగడమే కాకుండా దేశంలో అనేక ఘటనలు సాగుతూ ఉన్నాయన్నారు. ఎన్ని చట్టాలు వచ్చినా కూడా మహిళలపై -మిగతా 2 లో ...

వికసిత ఆంధ్రప్రదేశ్ సాకారమే సీఎం స్వప్నం : ఎమ్మెల్యే జీవీ - 8లో..

'వయనాడ్' విరాళాల సొమ్ము అందజేసిన ఏఐటీయూసీ-8లో..

కోనేరులో పడి బాలిక మృతి-3లో..

అమరుల త్యాగాలు కార్మికులకు దక్కడం లేదు

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర-వినుకొండ: భారతదేశ దాస్య శృంఖలాలను తెంచి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించి అమరులైన ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితమే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని. ఆ త్యాగధనులు ఆశించిన స్వాతంత్ర్య ఫలాలు సంపదను సృష్టించే అర్హులైన పేదలకు కార్మికులు కష్టజీవులకు దక్కడం లేదని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. గురువారం నాడు పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని సిపిఐ కార్యాలయం పై జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ 78 ఏళ్ళ స్వాతంత్ర్యానంతరం కూడా దేశంలో అణగారిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అన్నమో రామచంద్రా అని అర్రులు చాచే పేదల కోసం కూడు కోసం, గూడు కోసం, గుడ్డ కోసం దేశంలో పోరాటాలు జరుగుతున్నాయని మతోన్మాదుల దాడులతో -మిగతా 2 లో ...

మహనీయుల త్యాగాలను

స్మరించుకోవాలి

స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్, డా.బీ ఆర్ అంబేద్కర్, అల్లూరి సీతారామ రాజు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వంటి ఎందరో మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ అభివృద్ధి దిశగా -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

రెండు నెలల్లోనే గాడిలో పాలన

చంద్రబాబు అన్నారు. 4.5 కోట్ల మంది పేదల కడుపు నింపిన అన్న క్యాంటీన్ లాంటి గొప్ప పథకాన్ని, గత వైకాపా ప్రభుత్వం క్షుద్రరిత ధోరణిలో రద్దు చేసిందన్నారు. 4వేల పెన్షన్ ఇవ్వగలర అని హేళన చేసిన వారి మాతి పగిలేలా అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో చెప్పినట్లు మొదటి నెలలోనే 7వేలు పెన్షన్ ఇవడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన స్వల్ప వ్యవధిలోనే ఐదు హామీలపై సంతకాలు చేసి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ, జిల్లాఎస్పీ ఆర్.గంగాధరరావు, ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, కాగిత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావ్, బోడే ప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ డిఎస్పి శ్రీకాంత్, గుడివాడ ఆర్డిఓ పి.పద్మావతిలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి యాక్షన్ ప్లాన్

గౌరవం, తల్లిదండ్రులంటే ప్రేమ ఉండాలని అన్నారు. ఎన్నో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చూశాను కానీ నేడు జరుగుతున్న వేడుక మాత్రం తనకు జీవితాంతం గుర్తుంటుందని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు శాంతి, అహింస మార్గాల్లోనే స్వేచ్ఛ సాధించుకున్నారని, ప్రజలు, ప్రజా సంఘాలకు మాట్లాడే స్వేచ్ఛ, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు వచ్చిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరుగుతున్న ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో అందరి కళ్ళల్లో ఆనందం కన్పిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రభుత్వ శాఖలు శకటాలను ప్రదర్శించారు. ఏపీఎంఐపీ ద్వారా స్ప్రింకర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాల మంజూరు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఎమ్మెల్సీలు పంచుమర్తి అనురాధ, కేఎస్ లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ) స్వప్నిల్ పవార్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో కార్మికుల పాత్ర మరువలేనిది

పిలుపులను విజయవంతం చేయడంలో... నాయకత్వంపై బ్రిటిష్ అధికారులు, పోలీసు యంత్రాంగం దాడులు చేస్తున్నటువంటి క్రమంలో వారికి అండగా ఉంటూ రక్షణ వలయంగా ఉండేవారని కొనియాడారు. ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో నేటి పాలకులు చేస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటానికి కార్మికవర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, గుంటూరు నగర ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి మంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం మస్తాన్ దర్గా ప్రాంతంలో ఆటో కార్మికుల ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ జరగడం ఎంతో సంతోషకరమన్నారు. నేటి సమాజంలో ఆటో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఫైనాన్సర్ల వేధింపులతో ఆటో కార్మికులు అప్పుల పాలవుతున్నారని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం నూతనంగా తీసుకుని రాబోతున్న మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వలన ఆటో కార్మికులు కూడా నష్టం వాటిల్లుతుందని వారన్నారు. పై సమస్యలపై రాబోయే రోజుల్లో ఆటో కార్మికులు పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్.శ్రీనివాసరావు, ఎం.అస్లాంబేగ్, ఆర్.శివలింగ ప్రసాద్, షేక్ కరీముల్లా, షేక్ బాజీ బాబా తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌లో మహిళలకు రక్షణ కరువు

అఘాయిత్యాలు ఆగడం లేదన్నారు. మోదీ వికసిత్ భారత్ అనే దానికి అర్థం లేదన్నారు. కఠినమైన చట్టాలను తీసుకురావాలన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహిళల పట్ల అఘాయిత్యాలపై నిరసన తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు ములి సాంబశివరావు, కేఆర్ ఆంజనేయులు, ముఠా కార్మిక సంఘ కార్యదర్శి వియ్యపు నాగేశ్వరరావు, సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు సింగరాజు సాంబశివరావు, సంగుల పేరయ్య, సీనియర్ నాయకులు పల్లా సూర్యారావు, నాయకులు రాచాకుల శ్రీనివాసరావు, తదితర నాయకులు, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

దేశ సంపదను కాపాడుకుందాం

-సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: బీజేపీ పాలనలో కార్పోరేట్‌లు కొల్లగొడుతున్న దేశ సంపదను పౌరులు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మమత హెూటల్ వద్ద ది విజయవాడ ట్యాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ఉపాధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు, అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా రాము, ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు. సీపీఐ 36వ డివిజన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు మువ్వన్నెలజెండాను ఆవిష్కరించారు. ప్రజానాట్యమండలి సభ్యులు ఎస్కే నజీర్ దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా నజీర్‌ను నక్కా వీరభద్రరావు ఘనంగా సత్కరించారు. సమావేశానికి అధ్యక్షులుగా మందడి రామకృష్ణ వ్యవహరించారు. సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టు రమణ, నగర నాయకులు రాయన గురునాథం ఎస్కే ఆలీ గుర్రం జమలయ్య మందడి సామ్రాజ్యం కే భారతి సత్యవతి సాయి గజ్జల శ్రీనివాస్ జి కుమార్ స్థానిక పెద్దలు సానుభూతిపరులు పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.

అమరుల త్యాగాలు కార్మికులకు దక్కడం లేదు

హతాశులవుతున్న మైనారిటీ బలహీన వర్గాలకు అండగా నిలబడి దేశంలోని ఉగ్రమూకల అంతం కోసం పోరాడవలసిన దుస్థితి ఇంకా ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన ఝాన్సీ లక్ష్మీబాయి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ మహాత్మా గాంధీ లాలాజపతిరాయ్ లాంటి ఎందరో మహెూన్నతులు యువతీ యువకులను వారి త్యాగాలను పుణికి పుచ్చుకోవాలని దేశం అలాంటి వారికి రుణపడి ఉంటుందని వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయ వలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు దేశాన్ని సరిహద్దుల్లో కాపాడుతు అమరులైన వీర జవానులకు ఘనంగా నివాళులర్పించారు. 2014 సంవత్సరం నుండి గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నది. 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు ద్రవ్యోల్బణం పడిపోయింది దేశీయ జిడిపి పడిపోయింది. వేలాది పరిశ్రమలు మూతపడ్డాయి. దేశంలో నిరుద్యోగుల సంఖ్య కోట్లకు పెరిగిపోయింది. కేంద్రంలో గత 66 సంవత్సరాల పాలనలోని వివిధ పార్టీలు దేశం కోసం 55 లక్షల కోట్లు అప్పు చేస్తే బిజెపి గత 11 సంవత్సరాల పాలన లోనే 100 లక్షల కోట్లు తెచ్చి అభివృద్ధి చేశామంటున్నారే కానీ ప్రపంచంలో పేదరికంలో మన దేశం 130 స్థానాలు పైబడి ఉన్నదని పేదరికం పెరిగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న లక్షల కోట్లు సంపాదిస్తున్న అంబానీ ఆదానీల ఆస్తులు లక్షల కోట్లకు పెరిగిపోయాయి. ఈ ప్రభుత్వం ఎవరికోసం పనిచేస్తుందో మనం అర్థం చేసుకోవాలి దేశంలో దారిద్ర్య రేఖకు దిగువన 30 శాతంగా ఉన్న పేదల సంఖ్య ఏమాత్రం తగ్గడం లేదు కార్మికులకు కష్టజీవులకు రైతులకు వ్యతిరేకంగా కేంద్రం దుర్మార్గ చట్టాలు తెస్తున్నది తప్ప వాళ్ల సమస్యలు పరిష్కరించడం లేదు నిరంతరం రెక్కాడితే గాని డొక్కాడని పేదలకు కడగళ్ళు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో మనం జరుపుకుంటున్న ఈ స్వాతంత్ర్యం దినోత్సవ సంబరాలు పేదల కళ్ళల్లో ఆశాదీపాలు గానే ఉన్నాయి రాబోయే రోజుల్లో దేశంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సమ సమాజ స్థాపన కోసం, మతసామరస్యం, ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ కోసం, విభిన్న కులాలు, మతాలు కలిగిన మన దేశ ఐక్యత కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరం పోరాడుతుందని దానికి దేశంలోనే ప్రజాస్వామ్య అభ్యుదయ వాదులు మేధావులు లౌకిక రాజకీయ పార్టీల నేతలు కార్యకర్తలు దేశ అభ్యున్నత కోరే వివిధ వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా, నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి యు.రాము, జై ఎఐటియుసి నాయకులు ఆర్. వందనం, సిపిఐ నాయకులు ఎ. పవన్ కుమార్, పి వెంకటేశ్వర్లు, షేక్ కిషోర్, కే మల్లికార్జునరావు, సాంబయ్య, షేక్ మస్తాన్, సోమవరపు దావీదు, ధూపాటి మార్కు , టైలర్ సిలార్ సుబేదార్ యూనిస్ కోటేశ్వరరావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

అడుగులు వేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యతో పాటు స్వతంత్ర్య పోరాటంలో తమవంతు కృషి చేసి కృష్ణాజిల్లాకు ఎనలేని కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ పెరెడ్ గ్రౌండ్స్‌లో గురువారం ఉదయం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర జాతీయపతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణాజిల్లా ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాల బాలికలను ఆశీర్వదించారు. ఈ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతి ఒక్కరిలో మరింత దేశభక్తిని నింపుతుందని భావిస్తున్నానన్నారు. ఈ శుభ సందర్భంలో మన ప్రభుత్వం ద్వారా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి ప్రస్తావించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ ప్రసంశాపత్రాలను అందజేశారు. ఈ వేడుకల్లో ఇన్‌చార్జి డీఆర్వో శ్రీదేవి, బందరు ఆర్డీఓ ఎం. వాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాయవాదులు సమాజ హితంగా సాగాలి

- మెట్రోపాలిటెన్ సెక్షన్స్ జడ్జి సత్యానంద్

విశాలాంధ్ర-విజయవాడ: స్వాతంత్ర సమరంలో న్యాయవాదులు ప్రముఖ పాత్ర పోషించారని వారిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని మెట్రోపాలిటిన్ సెక్షన్స్ జడ్జ్ సత్యానంద్ అన్నారు. ది బెజవాడ బార్ అసోసియేషన్ ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కచ్చిదారులకు, కక్షి దారులకు సత్వర న్యాయం చేకూరటానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు పరస్పరం సహకారంతో సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రమౌళి రాజా, హజరత్తయ్య గుప్తా, శర్మ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. చిట్టినగర్, కేఎల్ రావు నగర్‌లో 1, 2, 4 అంగన్‌వాడీ కేంద్రాల్లో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వై.సౌజన్య, ఎస్.ఆల్ఫన్స్, ఆర్.హెలెన్, డి.విజయకుమారి, ఓ.జ్యోతి, గిరీషా, బేబిరాణితో పాటు సహాయాకులు పాల్గొన్నారు. గుణదల పడవలరేవు వద్ద నుంచ నోవా చిన్నారుల అభివృద్ధి కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవాని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వాసుపత్రి పిల్లల మనస్తత్వ నిపుణులు టి.దుర్గాప్రసాద్ విభిన్న ప్రతిభావంతు లైన చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నోవా కేంద్రం ఫిజియో థెరపిస్ట్ ఎన్.అశ్విని, ప్రత్యేక శిక్షకులు సీహెచ్.కృష్ణవేణి, ఎ.నాని, సీహెచ్.సందీప్ తదితరులు పాల్గొన్నారు. కేంద్రీయ విద్యాలయంకు చెందిన సౌట్స్ అండ్ గౌడ్స్ విద్యా ర్థులు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్‌టీఎస్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారాం, శ్రీనివాసరావు, ఎన్‌సీసీ కో.ఆర్డినేటర్లు పాల్గొన్నారు. బందర్‌రోడ్డులోని ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్‌కు చెందిన పెట్రోల్ బంక్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవంలో ఐఓఈ అధికారులు అనిల్‌కుమార్, కె.వరప్రసాద్, నందకిషోర్, బంక్ మేనేజర్ వెంకటప్పయ్య పాల్గొన్నారు. పోరంకి ఐఓసీ పెట్రోల్ బంక్ వద్ద నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ జమీల్ అహ్మద్ జెండా వందం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌కుమార్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

అంకిభావంతోనే అగ్రగామిగా : డీఆర్ఎం

విశాలాంధ్ర,విజయవాడ(గాంధీనగర్) : రైల్వే సిబ్బంది అంకితభావం, సమన్వయంతో కృషి చేయడంతో విజయవాడ డివిజన్ అదాయం అగ్రగామిగా కొనసాగుతూ ప్రత్యేకతను నిలుపుకుందని విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ పాటిల్ తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం రైల్వే స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన డీఆర్ఎం అనంతరం డివిజన్‌లోని సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ వల్లేశ్వర బి తోకల తో కలిసి ఆర్పీఎఫ్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. జాక్& జిల్ స్కూల్‌లో జాతీయ త్రివర్ణ పతాకాన్ని విజయవాడ డివిజన్ ఉమెన్స్ వెల్ఫేర్ అర్గనైజేషన్ అధ్యక్షుడు డాక్టర్ వర్షా పాటిల్ సభ్యులతో కలిసి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. డివిజన్ ఆసుపత్రిలో రూ.8 లక్షల విలువైన అధునాతన ఆర్థోపెడిక్ మిషన్లు అందజేశారు.

అంబోజి శివాజికి పితృ వియోగం

అంబోజి దానియేలు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట /వత్సవాయి: సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ తండ్రి అంబోజి దానియేలు (ఎర్రయ్య) (94) ఆయన స్వగ్రామం మల్కా

పురంలో మృతిచెందాడు. సమాచారాన్ని తెలుసుకున్న సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సీపీఐకి జీవితకాలం అభిమానిగా ఉన్న దానియేలు పార్టీ కోసం శ్రమించారని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుందాం : కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారి ఆదర్శాలను పాటించాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. 78వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ నందు ఎం ఎల్ ఎ కాగిత కృష్ణప్రసాద్ జాతీయపతాకాన్ని ఎగురవేశారు . ఈ సందర్భంగా ఎం ఎల్ ఎ కాగిత మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆదర్శాలను పాటిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మనం స్వాతంత్ర్యం సాధించుకున్నామన్నారు.వారంతా కష్టపడి సాధించిన ఈ స్వాతంత్ర్యం ఎంతో జాగ్రత్తగా మనం భద్రపరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనం మన బాధ్యతలను గుర్తు చేసుకుంటూ మన దేశానికి ఏమి చేయగలమో ఆలోచించుకొని మన దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో టిడిపి మండలపార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు ,ప్రముఖ న్యాయవాది అంగర రంగనాధ్ ,బొర్ర ఖాసి ,మల్లేశ్వరం గ్రామ సర్పంచి చెన్ను శ్రీనివాసరావు ,జొన్నలగడ్డ కొండలరావు ,ఎం డి నజీర్ ,ఎం డి నూరు బాష ,తదితరులు పాల్గొన్నారు.

సీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను ఎన్టీఆర్ జిల్లా సీపీ ఎస్వీ.రాజశేఖరబాబు ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ, వారిని స్ఫూర్తిగా తీసుకుని ఎల్లవేళా దేశ సేవకు, ప్రజల సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు గౌతమీ షాలి, ఏబీటీఎస్ ఉదయరాణి, టీ.హరికృష్ణ, కే.చక్రవర్తి, ఏడీసీపీలు టీ.కనకరాజు, ఎం.కృష్ణమూర్తి నాయుడు, ఆర్.శ్రీహరిబాబు, డీ.ప్రసాద్, ఏసీపీలు కేవీవీఎస్వీ.ప్రసాద్, కే.వెంకటేశ్వర్లు, డి.ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశప్రగతి మానవాళి కి పురోగతి : కొమ్మారెడ్డి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- భారతదేశ ప్రగతి మానవాళి పురోగతికీ సోపానాలని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు .78 వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు గురువారం స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ ఆవరణలో ఉపాధ్యాయులతో కలసి విద్యార్థులు ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమాలలో కొమ్మారెడ్డి కిషోర్, కొమ్మారెడ్డి శోభ, సెయింట్ జాన్స్ పాఠశాల డైరెక్టర్ సాబు జాన్, ఝన్సీ సాబు, సిబ్బంది పాల్గొన్నారు

కొనేరులో పడి బాలిక మృతి

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఆత్కూరుగ్రామనికి చెందిన నాలుగవ తరగతి చదువుతున్న అక్కినేని.మానస ఆడుకుంటూ ప్రమాదవు శాత్తు ఇంటి ఎదురుగా ఉన్న కోనేరు చెరువులో పడి మృతిచెందింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి పంపినట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య !

విశాలాంధ్ర-గన్నవరం : స్థానిక ఎస్సి కాలనీలో దానియేలు (32) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దానియేలుకు ముగ్గురు సంతానం. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి పంపినట్లు తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వీరులపాడులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వీరులపాడు: 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వీరులపాడు మండలం వెల్లంకి గ్రామంలో నూకవరపు బుచ్చేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెల్లంకి గ్రామ పాఠశాల నందు వివిధ రంగాలలో ప్రతిభ చూపిన పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహకాలను, గ్రామంలోని నిరుపేద వయోవృద్ధులకు బట్టలు, పండ్లు ను అందించారు.ట్రస్ట్ నిర్వాహక చైర్మన్ నూకవరపు వాసు అందజేశారు. పాఠశాలలో పది పరీక్షల్లో మొదటి, రెండవ, మూడవ స్థానంలో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఐదు, నాలుగు, మూడు వేలరూపాయల నగదును వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పధానోపాధ్యాయురాలు సిహెచ్ విజయలక్ష్మి, గ్రామ తెదేపా అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకటేశ్వర్రావు,దాములూరి మధు, సర్పంచ్, విద్యాకమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

బెజవాడ రాజారావు హైస్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ విద్యాధరపురంలోని బెజవాడ రాజారావు హైస్కూల్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ కరస్పాండెంట్ బెజవాడ రాజారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శ్యామ్ ప్రకాష్, ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి ప్రశంసాపత్రాలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ప్రతిభ కనబరిచిన సచివాలయ సిబ్బందికి ప్రోత్సాహక ప్రశంసా పత్రాలను స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం పంపిణీ చేశారు. ఈ ప్రశంసా పత్రాలు మొవ్వ మండలంలో పదిమంది సచివాలయం సిబ్బందికి లభించినట్లుఎండిఓ జి సుధా ప్రవీణ్ తెలిపారు.

సీనియర్ టిడిపి నేతకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలం లోని వానపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా టిడిపి సీనియర్ నేత, గ్రామ అభివృద్ధికై పాటుపడిన మహనేత, ప్రముఖ వ్యాపారవేత్త, అట్లూరి రామ్ బ్రహ్మం కు పాఠశాల కమిటీ, గ్రామ పెద్దలు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో గురువారం ఘన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ జుజ్జువరపు భాను ప్రసాద్ (బాజీ), పాతూరి బసవయ్య, మెండం దాసు, కాగిత లక్ష్మీనారాయణ, ఈడే సీతారామయ్య పాల్గొన్నారు.

విజయవాడ నగరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న చిన్నారి ప్రదర్శన

ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విదేశాల్లో భారతదేశానికి గుర్తింపు లభించే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నట్లు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ కొనియాడారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విజయవాడ ప్రెస్‌క్లబ్ వద్ద జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ మోడీ నేతృత్వంలో గణనీయంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఐజేయు నేషనల్ కౌన్సిల్ షేక్ బాబు స్వాతంత్రోద్యమ చరిత్రను వివరించడంతోపాటు భవిష్యత్తు భారత అభివృద్ధిలో పాత్రికేయుల పాత్రను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, సామ్నా విజయవాడ అధ్యక్షులు ఎమ్.వి సుబ్బారావు,ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు, జి.రామారావు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు ఎన్.సాంబశివరావు, యూనియన్ నాయకులు జి.రఘురాం, ఆకుల తిరుమలరావు ,దారం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడ నగరంలోని ఈఎస్ఐ డిస్పెన్సరీ వద్ద గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ నరసింహారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

జయ జయ ప్రియ భారత జనయిత్రీ !దివ్యధాత్రి. అంటూ పతాకావిష్కరణలు

విశాలాంధ్ర-కూచిపూడి : 78వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు మొవ్వ మండలంలో గురువారం పండగ వాతావరణంలో నిర్వహించుకొన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంకూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని, పసుమర్తి హరినాథ శాస్త్రి, సీనియర్ అసిస్టెంట్ నళ్ళగుళ్ళ వెంకటేశ్వరరావు, లైబ్రేరియన్ వైవి ఫణికుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మొవ్వ న్యాయస్థానం వద్ద న్యాయాధిపతి పి.రాజన్ ఉదయ్ ప్రకాష్, కూచిపూడి భాగవతమేళా ఆధ్వర్యంలో సిద్ధేంద్రయోగి మందిరం వద్ద పతాకాన్ని కళా రత్న డాక్టర్ వేదాంతం రాదే శ్యాం, మొవ్వ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కే మస్తాన్, తాసిల్దార్ కే మస్తాన్, గ్రామపంచాయతీ, సచివాలయాల వద్ద సర్పంచులు, పాఠశాలల్లో ఎస్.ఎం.సి. కమిటీ చైర్మెన్స్ ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRL. DISTRICT&SESSIONS JUDGE) AT BHADRADRI KOTHAGUDEM

M.V.O.P.No. 95 OF 2022

BETWEEN:

Gorle.Satyavathi & another -Claim/Petitioners

AND

Shankar Lal & others -Respondents

NOTICE

To

R2: M/S. VRAJ CARRIRIES, Rep by M.Part Jigar R Babaria, Owner of the Ash Tanker bearing No.AP-16-TE-7758 R/O H.NO.1 TRPT B C/o .Ultra Tech Cement Limited Budawada of Jaggaiahpeta Mandal NTR Krishana District Andhra Pradesh State.

That the **Claim/Petitioners** filed the above case against you for Compen sation Inspite of summons sent to you, you are evading to receive the summons on one or other pretext. Take note that the above case is posted on **29-8-2024.** If you fails to appear before this Hon'ble Court either person or through the counsel on **29-8-2024 at 10.30 AM** the matter will be determined as set ex-party

(By order of the court.)

Adjournment date: 29-8-2024

THOTA.MALLESWARARAO
Advocate, Kothagudem
Cell.No.9346930250

ప్రజలు, సిబ్బంది సహకారంతోనే నగరాభివృద్ధి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజలు, వీఎంసీ సిబ్బంది రెండు కళ్ళు లాగా నగరపాలక సంస్థకు సమన్వయంతో సహకరిస్తుండటం వల్లే నగరం అభివృద్ధి పథంలో నడుస్తోందని నగర మేయర్ భాగ్యలక్ష్మి అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో మేయర్, నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం.ధ్యానచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మేయర్ జాతీయ జెండాను, కమిషనర్ నగరపాలక సంస్థ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్సీసీ ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగ్, విద్యార్థుల నుంచి మేయర్, కమిషనర్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కేవలం ప్రజలు, కార్పొరేషన్ సిబ్బంది సహకారంతోనే నగరాభివృద్ధి సాధ్యమపడిందని, అందుకు నిదర్శనం స్వచ్ఛ సర్వేక్షన్‌లో వస్తున్న ర్యాంకులే ఉదాహరణనన్నారు. అనంతరం వివిధ శాఖలలో ప్రతిభావంతులకు పురస్కారాలు అందజేశారు. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో నగర డిప్యూటీ మేయర్ అవుతూ శైలజరెడ్డి, కార్పొరేటర్లు ఉమ్మడి చంటి, సత్తిబాబు, రహమతున్నీసా, షాహినా సుల్తానా, అడిషనల్ కమిషనర్‌లు డాక్టర్ ఏ.మహేష్, కేవీ.సత్యవతి, సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ.ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ ఏం.ప్రభాకర్‌రావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రత్నావళి, డిప్యూటీ కమిషనర్ సృజన, అకౌంట్స్ ఎగ్జామినేనర్ చక్రవర్తి, ఎకౌంట్స్ ఆఫీసర్ సత్యనారాయణమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

డీటీసీ కార్యాలయంలో...

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణాల అర్పించి మన దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని అలాంటి మహనీయులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని డీసీపీ ఎం.పురేంద్ర అన్నారు. స్థానిక బందరు రోడ్డులోని డీటీసీ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా డీటీసీ పురేంద్ర

పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులకు ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారులు ఆర్.ప్రవీణ్, వెంకటేశ్వరరావు, శివరామ్‌గౌడ్, ఏపీ రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం.రాజుబాబు, కార్యాలయ పరిపాలనాధికారులు సీహెచ్.శ్రీనివాసరావు, అబ్దుల్ సత్తార్, నాగమురళి, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భద్రాచలం, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్స్, హోంగార్డులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన, దాని ఫలాలు అందరికీ అందడం లేదని అలా కాకుండా ప్రతి ఒక్కరికి దాని ఫలాలు అందేలా కృషి చేయాలని సీపీఐ బందరు నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మచిలీపట్నంలో మోదుమూడి శ్రీహరిరావు భవనంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగఫలం, భారత దేశం, బ్రిటిష్ వారి దాస్య శృంకలాల నుండి బయటపడటానికి దోహదం చేసిందని, కానీ నేటి రాజకీయ పార్టీల స్వార్థ చింతన వల్ల వాటి ఫలాలు బడుగు బలహీన వర్గాల వారికి అందడం లేదని, దీనికోసం సీపీఐ నిరంతర కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణరావు, ఎం గౌతమ్, అనగానిలక్ష్మి, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో ఉంది

విశాలాంధ్ర-గన్నవరం : స్వాతంత్ర పోరాటంలో కమ్యూనిస్టు పాత్ర ఎంతో ఉందని సీనియర్ సీపీఐ నాయకులు పెద్దు వెంకటరత్నం అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం గన్నవరం సీపీఐ కార్యాలయంలో జాతీయ జెండాను ఎస్టీయూ రాష్ట మాజీ అధ్యక్షులు పెద్దు వెంకటరత్నం వేగురవేశారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ కేంద్రంలో పాలిస్తున్న బీజేపీని ఆర్ఆర్ఎస్ వెనుక ఉంది నడిపిస్తుందని ఆరోపించారు. బీజేపీ విచ్చింనకర భావాజలతో సమాజాన్ని చీల్చేచేందుకు కుట్రలు పనుతుందన్నారు. భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చే యందుకు బీజేపీ కుట్రలు పనుతుందని ఆరోపించారు. దేశంలో సోషలిస్టు సమాజాన్ని నిర్మిచటానికి కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తోం దని విమరించారు. స్వాతంత్ర పోరాటంలో బాగస్వాములు కానీ పార్టీ బిజెపి అన్నారు. బిజెపి అధికారంలో వచ్చాకా స్వాతంత్రం మేమె తెచ్చాం అనటంలో విడ్డురంగా ఉందన్నారు. ఎందరో స్వాతంత్ర పోరాటంలో అశు వుబాసి వీరుల జ్ఞాపకార్థంగా స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాదుదేవారావు, గొంది శోభన చలపతిరావు, కట్టవరపు విజయరావు ఎన్.మోహన్‌రావు, వెంగళ్ల రంగారావు, సిహెచ్ భవాని ప్రసాద్, సిహెచ్ అశోక్ కుమార్, పి శంకరరావు, ఎర్రగుంట్ల వినోద్, పులపాక భాస్కరరావు, వేమూరి తిరుమలరావు, శ్రీమాన్, యలవర్తి రవి సూరిబాబు బాబు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం కూచిపూడి-పెదపూడి సెంటర్లోని చలసాని కాంచన రావు సీపీఐ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కొండా నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకుడు చెరుకు సత్యనారాయణ, వలి భాషా తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో జిల్లాలోనే గుడ్లవల్లేరు మొదటి స్థానం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: ఈ ఆగస్టు నెల 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో కృష్ణాజిల్లాలోనే గుడ్లవల్లేరు మండలం మొదటి స్థానాన్ని గెలుచుకుంది. ఈ సందర్భంగా ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో జరిగే ఉత్తమ ప్రతిభావంతులైన ఉద్యోగుల ప్రశంసా పత్రాల ప్రదానంలో గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డి. కృష్ణవేణి ఈ అవార్డు ను కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కృష్ణవేణి మాట్లాడుతూ గుడ్లవల్లేరు మండలానికి ఈ గౌరవం దక్కడం చాలా ఆనందాన్ని కలిగించిందని అన్నారు. మండలంలోని ఉద్యోగులందరూ పెన్షన్ పంపిణీలో చేసిన కృషికి, చూపిన చొరవకు మంచి గుర్తింపు లభించిందని అభిప్రాయపడ్డారు. ఈ స్ఫూర్తితో మండల ఉద్యోగులంతా మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఉత్తమ ఎంపీడీవోగా ఈ సత్యకుమార్

విశాలాంధ్ర-గన్న వరం : 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో డిపిఓ జెసి చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో అవార్డును గన్నవరం ఎంపీడీవో ఈ సత్యకుమార్ అందుకున్నారు.మొత్తం ఉద్యోగ పర్వ ములో 11వసారి ఈ అవార్డు తీసుకున్నాను గన్నవరం మండలంలో ఎంపీడీవో గా ఉద్యోగం చేపట్టిన సంవత్సరకాలంలోనే రెండవ అవార్డు తీసుకున్నారు. మొదటి అవార్డు ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జనవరి 26 2024 అందుకోవటం జరిగింది.

ఆకట్టుకున్న 100 అడుగుల జాతీయ జెండా

విశాలాంధ్ర-గూడూరు : గూడూరులో 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పెట్రోల్ బంకులో ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయజెండా పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, మాజి డిప్యూటీ స్పీకర్ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య , మచిలీపట్నం జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

15వ డివిజన్‌లో 2వేల మందికి మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా జన్మదినం సందర్భంగా గురువారం 15వ డివిజన్‌లోని రామలింగేశ్వర పడవలరేవు సెంటర్‌లో 2వేల మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె స్థానికులకు మిటాయిలు, మజ్జిగ ప్యాకెట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర డిప్యూటీ మేయర్ ఆళ్ళ చెల్లారావు, వైసీపీ డివిజన్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, నాయకులు మోహన్‌రావు, బాలాజీ, అకిరేయ, నాయుడు, రామచంద్రరావు, డివిజన్ పెద్దలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ళ చెల్లారావు, డివిజన్ పెద్దలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సహకార చట్టాన్ని సరళీకృతం చేసిన ఘనత ఎన్టీఆర్‌దే

విశాలాంధ్ర-విజయవాడ : దేశంలో ఇప్పటివరకు సహకార చట్టాన్ని సరళీకృతం చేసిన ఏకైక ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఒక్కరేనని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) డైరెక్టర్, సహకార భారతి పూర్వ అధ్యక్షులు శ్రీ సతీష్ కె.మరాఠే గుర్తుచేశారు. అయితే దానికి అనుగుణంగా వివిధ కారణాల వల్ల తర్వాత అభివృద్ధి జరగలేదనేది వేరే విషయమని, దేశమంతా ఇదే పరిస్థితి నెలకొని వుందన్నారు. దేశంలో సహకార వ్యవస్థ ఆశించిన రీతిలో అభివృద్ధి చెందకపోవడానికి ప్రధాన కారణం సహకార చట్టమేనని ఆయన స్పష్టం చేశారు. ఆయన బుధవారం స్థానిక సహకారభూమి జర్నల్ సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ప్రఖ్యాత సహకారవాది వైకుంఠ మెహతా చిత్రపటాన్ని ఆవిష్కరించి, సహకార పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా సహకారభూమి, నగరంలోని వివిధ సొసైటీల సభ్యులతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ లో కూడా సవరణలు చేయాలని, తద్వారా సహకార సంస్థలు పెట్టుబడిదారుల సహకారం పొందే వీలు కలుగుతుందన్నారు. దీనికి అనుగుణమైన విధానాలు రూపొందించాల్సిందిగా తాను కేంద్ర ప్రభుత్వాన్ని, రిజర్వ్ బ్యాంక్ ని కోరుతున్నట్టు ఆర్బీఐ డైరెక్టర్ శ్రీ సతీష్ కె.మరాఠే వివరించారు. ఈకార్యక్రమంలో సహకారభూమి గౌరవ సంపాదకులు దాసరి కేశవులు, ఎడిటర్ అక్బర్ పాషా, రత్నప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేపీ టవర్స్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కేపీ టవర్స్ ఏ బ్లాక్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం విజయవాడ సీతారామపురంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అసోసియేషన్ సెక్రటరీ వంగపండు రమేష్ నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఎగురువేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ట్రెజరర్ కే.సువర్ణ, కమిటీ సభ్యులు పి.ప్రసాద్, సిహెచ్.ప్రసాద్, డాక్టర్ సుమన తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

గుంటూరు నగరపాలక సంస్థలో: గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ

వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గుంటూరు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, జిన్నాటవర్ సెంటర్, ఎన్టీఆర్ స్టేడియంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఎన్‌సీసీ విద్యార్థుల పెరేడ్ తిలకించి, గౌరవ వందనం స్వీకరించారు. విధుల్లో ప్రతిభ కనబరచిన నగర పాలకసంస్థ ఉద్యోగులు, ప్రజారోగ్య కార్మికులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. హిమని సెంటర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్ శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, డి.వెంకట లక్ష్మీ, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఈ ఎం.శ్యాం సుందర్, ఎంహెచ్ఓ మధుసూదన్, ఈఈ సుందర్రామిరెడ్డి, ఏడిహెచ్ రామారావు, మేనేజర్ ప్రసాద్, డీఈఈ మహ్మద్ రఫిక్, ఎన్‌సీసీ అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ యూనివర్సిటీలో: దేశం అభివృద్ధి చెందాలన్నా, సమాజంలో మార్పు మొదలవ్వాలన్నా విద్యార్థులతోనే

సాధ్యమని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారా, ఫార్మసీ, జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పంద్రాగస్టు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగ భూషణ్ మాట్లాడుతూ దేశం ఎంత ప్రగతి సాధించినా... ఇంకా చేయాల్సింది, ప్రయాణించాల్సింది మిగిలే ఉంటుందని అన్నారు. విద్యార్థుల్లో ఎంత సృజనాత్మకత ఉంటే దేశం అంత వృద్ధిలోకి వస్తుందని తెలిపారు. అనంతరం వారం రోజుల స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన డిబేట్, మాక్ పార్లమెంట్, క్విజ్, డ్రాయింగ్, హ్యాండ్ పేయింటింగ్, ఎలక్యూషన్, షార్ట్‌ఫిల్మ్‌లో సత్తాచాటిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

గుంటూరులోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి

ఈశ్వరరావు ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ మస్తాన్‌వలి, షేక్ మస్తాన్ వలి, వణుకూరి శ్రీనివాసరెడ్డి, అంబటి రత్తయ్య, బిళ్ళా సునీల్, బొట్ల బ్రహ్మయ్య, షేక్ ఇంతియాజు, జాన్ బాబు, విజయ, సుధీర్ బాబు, కింగ్ బాబు, శివరామకృష్ణ, గురుబ్రహ్మాచారి, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, మోషే మౌలాలి, జకరయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అర్బన్ కార్యాలయంలో: తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో

అర్బన్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాధ, పేద విద్యార్థులకు పుస్తకాలు, రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన డేగల యూత్ సునీల్, హనీఫ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండెపు శేఖర్, కోన కొండలు, డేగల యూత్ ల్లపాల్గొన్నారు.

ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో: ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హాస్పి టల్ చైర్మన్ డేగల ప్రభాకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్లు అచ్చెం శెట్టి అన్వేష్ కుమార్, డాక్టర్ సాయి రాజశేఖర్ కాసుల, డాక్టర్ తేజస్వి జల్లేపల్లి, డాక్టర్ పవన్ కుమార్ బడుగు, హాస్పిటల్ సీఏఓ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి కార్యాలయంలో.. గుంటూరులోని ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి కార్యాలయంలో ఉర్దూ పాఠ శాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాబియ బస్రి, ఉపాధ్యాయులు సాజిదా, హాభి బున్నీసా, హసన్ బేగ్ పాల్గొన్నారు.

పొన్నూరు రోడ్డులో: స్థానిక పొన్నూరు రోడ్డులోని షేక్ ఉస్మాన్ కార్యాలయం వద్ద 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉస్మాన్ స్థానిక నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లవరపు చిన్న, అల్లాబక్షు, అబీద్, మాత్తయ్య, ఉమర్ షరీఫ్, వలి, యాసీన్, కోటయ్య, మాక్బుల్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీఎంఈ పాఠశాలలో: స్థానిక పొత్తూరులోని ఎంసీఎంఈ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు జి.శాం తమూర్తి జెండా ఆవిష్క రించారు. విద్యార్థులు

సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రముఖ ప్రసంగీకులు సంగిరెడ్డి హనుమంతరెడ్డి, పాఠశాల డైరెక్టర్లు నందమూరి సౌగంద్ కృష్ణ, నందమూరి దీప్తి, కార్తీక్ పాల్గొన్నారు.

తాడికొండలో: త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర దినోత్సవం అని సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివ శంకర్ రావు అన్నారు. పొన్నె కల్లు సీపీఐ కార్యాలయ ఆవ రణలో స్వాతం

త్ర్య వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేశారు. స్వాతంత్ర దినోత్సవ విశిష్టత, ప్రాధాన్యత, కమ్యూనిస్టుల పాత్ర గురించి శివశంకర్ రావు వివరించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, శాఖ, బాలికల గ్రంథాలయం, పలు స్కూల్స్, హైస్కూల్స్, కళాశాలలో, పంచాయతీ కార్యాలయాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తాడికొండ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.

విశాలాంధ్ర-మంగళగిరి : 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మంగళగిరి పట్టణంలోని

సీపీఐ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేసి జెండా వందనం చేశారు. ముందుగా సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలది జాన్ బాబు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్య నారాయణ, జవ్వాది సాంబశివరావు, పంతగాని మరియ దాసు, ఉడత శ్రీనివాసరావు, దొడ్డి ఈశ్వరరావు, బాపన పల్లి అంజిబాబు, బాపనపల్లి శ్రీనివాసరావు, బాపనపల్లి శంకర్రావు, భాస్కర్ రావు, ఉయ్యాల సత్యనారాయణ, ముక్కంటి, కాకర్ల నరసింహారావు, వి.నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో.. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళగిరి పట్టణం లోని ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో గురువారం

ఘనంగా నిర్వహించారు. ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్రాంచ్ కమిటీ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బత్తూరి మోహనరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, జోనల్ మేనేజర్, మంగళగిరి బ్రాంచ్ మేనేజర్ రవిశంకర్, బ్యాంకు డైరెక్టర్, బ్యాంకు సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలు ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక తహశీల్దార్ కార్యాల

యంలో ఎస్సీ బాలుర వసతి గృహంలో ఇన్‌చార్జి తహశీల్దార్ రాజా రమేష్ మోహన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపి డివో రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ రైటర్ దేవదాసు ఆధ్వర్యంలో జాతీయ జెండా గుర్తింపు కలిగిన రంగులతో కూడిన బెలూన్, జెండాల అలంకరణతో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎ.ఎస్.ఐ శ్రీనివాసరావు జెండా ప్రతిష్ట కార్యక్ర మాన్ని నిర్వహించారు విజయవం తంగా నిర్వహించారు. ఫిరంగిపురం గ్రామ సచివాల యంలో సర్పంచ్ మేడా బాబు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితమే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు.

విశాలాంధ్ర-మంగళగిరి : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంగళగిరి నిర్మల ఫార్మసీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ డీజీపీ ఆఫీస్ డి.కోటేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో సిఐడీజీబీ వాసు, రెవరెండ్ డాక్టర్ శౌరీలు, బ్రదర్ అండ్ సిస్టర్ అగతా, కళాశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, మహిళా విభాగం కోఆర్డినేటర్ సిహెచ్ సుప్రియ, జాతీయ సేవా పథకం స్టూడెంట్స్ కోఆర్డినేటర్ మణికంఠ, షణ్ముతి కేదార్పురి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వినుకొండ: 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకను పురస్కరించుకొని వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు మెజిస్ట్రేట్ ఎం.మహతి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మహనీయుల త్యాగాల్ని స్మరించుకున్నారు. అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభకాంక్షలు

తెలియచేశారు. ఈ వేడుకల్లో భాగంగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లోని విద్యార్థులకు డ్రగ్స్ అడిక్షన్ వలన కలుగు పరిణామాల గురించి చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కెఎస్ఎంవి నాయుడు, సెక్రెటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ గాలి నాగరాజు, జాయింట్ సెక్రెటరీ ఎలవర్తి శ్రీనివాసరావు, ట్రెజరర్ చీమకుర్తి బ్రహ్మం, ఏపీపీ దండే వెంకటేశ్వర్లు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి స్కూల్స్‌లో..

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక గీతాంజలి స్కూల్స్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా

నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ వై.శేషగిరిరావు ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకొని జాతి గౌరవపడే పౌరులుగా ఎదగాలని, దేశమాత రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలతో పుర వీధుల్లో చేసిన ప్రదర్శనలు చూపరులను విశేషంగాలరించాయి. కార్యక్రమంలో టి.కృష్ణవేణి, కరెస్పాండెంట్ వైఎల్ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గీతాంజలి రెసిడెన్షియల్ స్కూల్‌లో..

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక వెన్నపూస కాలనీ నందు గల గీతాంజలి రెసిడెన్షియల్ స్కూల్ నందు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినుకొండ శాసనస భ్యులు జీవి ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు పాల్గొని

స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విలువలతో కూడిన విద్యను అందించే దిశగా అడుగులు వేస్తుందని తల్లికి వందనం కార్యక్రమంతో చదువుకునే ప్రతి బిడ్డకు ఆసరాగా తల్లి అకౌంట్ నందు 15000 రూపాయలను జమ చేస్తుందని, కాబట్టి ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను గుర్తెరిగి చక్కగా చదువుకొని తల్లి దండ్రుల పేరును, ఉపాధ్యాయుల పేరును, పాఠశాల పేరును, పుట్టిన గడ్డ పేరును నిలిపి భావి భారత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన పలు దేశ భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ వై యల్ కిషోర్, ప్రిన్సిపాల్ టి కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎం వర్సిటీలో: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం 78వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకలు సభలో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రదానం చేశారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు ఎంతగానో అలరించాయి. వీరు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్ కుమార్, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

పొన్నూరులో: ఎందరో వీరుల త్యాగాల ఉత్తేజం, మరెందరో వీరులు ఉరికంబాలకెక్కిన త్యాగ ఫలితమే మనదేశ స్వాతంత్రమని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి అరేటి రామారావు అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో ఆటో కార్మికులు జరిపిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు సత్యన్నారాయణ, రత్న బాబు, సుబ్బయ్య, సుధీర్, వెంకయ్య, ఖజావాలి, ఏఐటీయూసీ నాయకులు గుంటూరు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గాయకులు ఘంటా రాజేంద్ర కుమార్ స్వాతంత్ర్యం వచ్చిన విధానం గురించి నాయకులు చేసిన త్యాగాల గురించి పాడిన పాటలు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి.

దుగ్గిరాలలో: మండల కేంద్రమైన దుగ్గిరాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సునీత ఆధ్వర్యంలో అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయములో ఇన్‌చార్జ్ ఎండీఓ పురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో, పంచాయతీ కార్యాల యంలో కుషీ భాయ్, పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకట రవి ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్, జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ తదితర ప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, వీఆర్వోలు, వీఆర్ఏలు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో: స్థానిక సీపీఐ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటిని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎస్.వీరాంజనేయులు, మండల కార్యదర్శి మామిడి అంకమ్మరావు, ఏఐటీయూసీ కార్యదర్శి గోపిరెడ్డి నాగిరెడ్డి, ఏఐటీయూసీ అధ్యక్షులు మేడా తాతారావు, ఏఐవైఎఫ్ నాయకులు జి.ప్రవీణ్, విశ్రాంత ఉపాధ్యాయులు టి.రామకోటేశ్వరావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదనందిపాడు: మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక పీఏఎస్ కళాశాలలో అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ జెండాను ఎగురవేసి కమిటీ సభ్యులు, అధ్యాపకులతో కలిసి కళాశాలలో మొక్కలు నాటారు. స్థానిక అశోక స్కూల్‌లో పెదనందిపాడు రోటరీ క్లబ్ అధ్యక్షుడు నల్లపునేని శివప్రసాద్, కార్యదర్శి ఎన్‌వీఎస్ నాగేశ్వరరావులు పాల్గొని వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

చిలకలూరిపేట: దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహ నీయుల త్యాగాల ఫలితమే ఈరోజు జరుపుకుంటున్న 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలని

పలువురు ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు, ఏఐవైఎఫ్ నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని పురుషోత్తపట్నం శివారులోని గల గిరిజన గురుకుల పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ తదుపరి ప్రధానోపాధ్యాయురాలు ముదునూరు కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక పట్టణ అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దేవర డేవిడ్, కోశాధికారి బి. రాంబాబు నాయక్, యం.వెంకటేష్ నాయక్, ఏపీ ప్రైవేట్ కాంపౌండర్స్ నర్సులు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తుర్లపాటి వెంకట నగేష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, పలువురు నాయకులు, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

విశాలాంధ్ర-చిలకలూరిపేట: స్వతంత్ర పోరాటంలో ఎంతోమంది తమ ప్రాణాలను బలి దానం చేసి అమరులయ్యారని వారి ఆకాంక్షల మేరకు ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేయాలని సీపీఐ ఇన్‌చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ చెప్పారు. సీపీఐ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, నాయకులు నాయుడు శివకుమార్, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్ సింగ్, సుంకర రత్తయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మెగావత్ సాయి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో 78వ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గోవిందు శంకర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గల జాతీయ జెండాను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచర్ల రామ కోటేశ్వరరావుతో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు జాతీయ పతాకాలను ప్రదర్శించారు. వేద పాఠశాలలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాల యందు జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. పట్టణంలోని లోక్ సత్తా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు.

విశాలాంధ్ర-దుర్గి: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయం,పోలీసు స్టేషన్ లో తహశీల్దార్ ఫణీంద్ర కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యేచూరి సునీత సాయి శంకర్, శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ పి.వేణు గోపి, సొసైటీ కార్యాలయంలో సెక్రటరీ కోటేశ్వర రావు, గ్రామ సచివాలయాల్లో ఆయా సర్పంచులు, పాఠశాలల్లో స్కూల్ మేనేజిమెంట్ కమిటీ ఛైర్మన్ లు జాతీయ జెండాలు ఎగురవేశారు. సాయితేజ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల నుంచి బస్టాండ్ సెంటర్ వరకు స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఇన్చార్జ్ ఎంపీడీఓ జి.ఎల్ఎన్ గుప్తా, పి.శివప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముండ్ల మూరి సుహాసిని అనిల్ కుమార్, తహసీల్దారు కార్యాలయంలో తహశీల్దార్ వేముల వెంకట నాగరాజు, పోలీస్ స్టేషన్ ఎస్ఐ లేళ్ళ లోకేశ్వరరావు, ఎంఆర్సీలో ఎంఈవో మద్దికుంట సాంబశివరావు, మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం వాసుబాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాధాకృష్ణ, పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సర్పంచ్లు జాతీయ జండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో పేరుమీన శీతారామయ్య, ఎపిఎం రామారావు, ఈఓపిఆర్డి సుగుణ, సర్పంచ్ యాగశిరి చెన్నమ్మ, వైస్ ఎంపిపి రంగారావు, ఎంపిటిసి పోతురాజు, మాజి ఎంపిపి చూండూరి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు జజ్జూరి హైరామూర్తి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డెబ్బై ఎనిమిదవ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న మహిళా బాలల

గుంటూరు శాఖ గ్రంథాలయం నందు ప్రముఖ న్యాయవాది, సామాజిక సేవకులు, జీవితకాల సాఫల్య పురస్కార గ్రహీత, సేవా జ్యోతి మువ్వా మృత్యుంజయరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించిన బాలలతో చాక్లెట్లు పంచిపెట్టారు. అనంతరం మువ్వా మృత్యుంజయరావు పిల్లలకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. గ్రంథాలయ అధికారులు బి.శకుంతల, పి.సత్య శిరీషల ఆధ్వర్యంలో 'జెండా వందన' కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ పాఠశాల టీచర్లు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పి.కోటేశ్వరి, పి.సుధాకర్, లక్ష్మీ పాల్గొన్నారు.

ఐఎంఎ ఆధ్వర్యంలో..

భారతదేశం వేగంగా అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఐఎంఏ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నూతక్కి శ్రీనివాస రావు మాట్లాడుతూ నాటి ఎందరో త్యాగమూర్తులు అందించిన స్వాతంత్ర్య ఫలాలను నేడు ప్రతి ఒక్క భారతీయుడు అందుకుంటున్నట్లు పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన వారి త్యాగాలను గుర్తు చేసుకోవడం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఐఎంఏ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ బూసిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో ప్రాణ త్యాగం చేశారని, వారి త్యాగాలను గుర్తు చేసుకోవటం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ విశ్వేశ్వరరావు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ఎలెక్ట్ డాక్టర్ గార్లపాటి నందకిషోర్, ఉపాధ్యక్షులు డాక్టర్ వెలగా మహేష్, డాక్టర్ బిబి అప్పారావు, డాక్టర్ ఈదర కృష్ణమూర్తి, డాక్టర్ టి.సేవా కుమార్, డాక్టర్ జె.హనుమంతరావు, డాక్టర్ నాగూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

తూర్పు నియోజకవర్గంలో : గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీకార్యాలయంలో ఆ నియోజకవర్గ సమన్వయకర్త నూరిఫాతిమా ఆధ్వర్యంలో గురువారం

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా వైసీపీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ నాటి స్వాతంత్ర సమరయోధుల కృషి వలనే నేడు దేశ ప్రజలు వివిధ రకాల వృత్తి నైపుణ్యాలతో సుఖంగా జీవిస్తున్నారని, యువత అంతా వారిని స్ఫూర్తిగా చేసుకొని అడుగు జాడల్లో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు, వివిధ శాఖల మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు ఇన్‌ఛార్జులు, వార్డు అధ్యక్షులు, జంబో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో..

ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ డేగల ప్రభాకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పర్వదినమని పేర్కొన్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాల వల్ల దేశానికి స్వాతంత్రం వచ్చిందని, అహింస, సత్యాగ్రహం అనే శక్తివంతమైన ఆయుధాల వల్ల దేశానికి స్వాతంత్ర సాధన సాధ్యమైందన్నారు. గాంధీ నాయకత్వంలో భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడిందని, బ్రిటిష్ పరిపాలన నుంచి విముక్తి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్లు అచ్చెంశెట్టి అన్వేష్ కుమార్, డాక్టర్ సాయి రాజశేఖర్ కాసుల, డాక్టర్ తేజస్వి జల్లేపల్లి, డాక్టర్ పవన్ కుమార్ బడుగు, హాస్పిటల్ సీఏఓ పార్థ సారధి పాల్గొన్నారు.

సీఓసీఎం ఆధ్వర్యంలో : ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా మా దేశానికి స్వాతంత్రం వచ్చిందని బాపట్ల జిల్లా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాతంగి శ్రీకాంత్ కొనియాడారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ముత్యాల రెడ్డి నగర్ లో ఉన్న క్రైస్ట్ ఆర్ఫన్ సెంటర్ మినిస్ట్రీస్ (సిఓసిఎం) డైరెక్టర్ మెరుగుమోలు స్టీఫెన్ సుందర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాతంగి శ్రీకాంత్ మాట్లాడుతూ సిఓసిఎం ఆధ్వర్యంలో ఆ సంస్థ డైరెక్టర్ మెరుగుమోలు స్టీఫెన్ సుందర్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. స్వాతంత్ర సముపార్జన గావించిన ఎందరో త్యాగమూర్తులను ప్రతి భారతీయుడు మననం చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి మదర్ థెరీసా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సాంబశివరావు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి కొరగంటి సువర్ణ కుమారి, కార్యదర్శి బొడ్డు బ్లాండినమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్‌డివిజన్)
గురజాల వారి కోర్టులో
I.A. No. 294 / 2024 in O.S. No. 2 / 2022
బిట్వీన్ :
తాళ్ళూరి సునీల్, S/o.ప్రభాకర్ రావు, R/o. పిడుగురాళ్ళ ...పిటీషనర్/1వ ప్రతివాది
మరియు
గొడుగుల వంశీకృష్ణ, S/o.మురళీవర్మ ...రెస్పాండెంట్/2వ ప్రతివాది.
To
గొడుగుల వంశీకృష్ణ, S/o.మురళీవర్మ, R/o. నవోదయకాలని, గుంటూరు.
పై నెంబరు పిటీషన్ ను పిటీషనర్ మీపై పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్ నందు,పిటీషనర్ మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు గ్రామములో వుండి తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ దిగువ పత్రికా ప్రకటన ద్వారా మీకు నోటీసులను ఆర్డర్ వేసియున్నారు. సదరు వాయిదా రోజున మీరు స్వయంగాగాని, లేక వకీలు ద్వారాగాని వచ్చి మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు పిటీషన్ నందు మీపై పరోక్షముగా తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 20-09-2024.
బారెడ్డి నాగిరెడ్డి, న్యాయవాది,
గురజాల. సెల్:76609 11177

దేశ ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేశ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా జి.ఎస్.టి ఉద్యోగులు తమ శక్తి మేర పని చేసి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని కేంద్ర జి.ఎస్.టి కమీషనర్ సాధు నరసింహారెడ్డి పిలుపు నిచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గుంటూరు కన్నవారితోటలోని జి.ఎస్.టి ప్రధాన కార్యాలయంలో కమీషనర్ నరసింహారెడ్డి జాతీయ జెండా ఎగుర వేసి మాట్లాడారు. దేశాభివృద్ధికి జి.ఎస్.టి ఆదా యమే కీలకమన్నారు. ప్రతి ఉద్యోగి ఆర్థికాభివృద్ధే లక్ష్యం గా పని చేసి, దేశ సేవకు దోహదపడాలన్నారు. కార్యక్ర జాయింట్ కమీషనర్ బి. లక్ష్మినారాయణ ఎసిలు నాగ రాజు, రవికు మార్, సూపరింటెండెంట్లు గాదె శ్రీనివా సరెడ్డి, యుగం ధర్, మూర్తి, నవీన్, సురేష్, ఈశ్వర్,చిట్టి పాల్గొన్నారు.

మరో స్వాతంత్ర్య పోరాటం జరగాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నవ భారత నిర్మాణం కోసం అసమానతలు, అవినీతి, నిరక్షరాస్యత, పేదరికం, నిరుద్యోగం లాంటి సమస్యల పరిష్కారం కోసం దేశ ప్రజలు మరో స్వాతంత్ర్య పోరాటాన్ని నిర్వహించాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బొంగరాలబీడులోని నిరుపేదల యానాది కాలనీలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న గిరిజనులు, దళితులు అతి పేదల దగ్గరికి స్వాతంత్ర్య ఫలాలు చేరటానికి పౌర సంస్థలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జీఆర్ భగత్ సింగ్, విజయ కుమారి, జూపూడి శ్రీనివాసరావు, గౌరీ శిరీష, నేలపాటి నాగభూషణం, పాల్గొన్నారు.

కళలకాణాచి నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర-తెనాలి : పట్టణానికి చెందిన కళలకాణాచి-తెనాలి సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం బుర్రిపాలెం రోడ్డు బి.సి. కాలనీలోని పట్టణ రంగస్థల కళాకారుల భవనంలో జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2019లో స్థాపించిన కళలకాణాచి సంస్థ కార్యవర్గ గడువు 2024 ఆగస్టులో ముగియడం వలన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ గౌరవ అధ్యక్షుడిగా ప్రవాసభారతీయుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి, అధ్యక్షుడిగా సినీ మాటల రచయిత డాక్టర్ సాయి మాధవ్ బుర్రా, ఉపాధ్యక్షుడిగా చెరుకుమల్లి సింగారావు, ప్రధాన కార్యదర్శిగా సినీ, టి.వి., రంగస్థల నటుడు గోపరాజు విజయ్, సహాయ కార్యదర్శులుగా అయినాల మల్లేశ్వరరావు తదితరులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. 2027 వరకు కొనసాగుతుంది.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి, పరిసర ప్రాంతాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెనాలి మున్సిపల్ కార్యాలయంలో తెనాలి మున్సిపల్ ఛైర్‌ప ర్సన్ తాడిబోయిన రాధిక సంబంధిత కార్యాలయాలపై తెనాలి మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న జాతీయ జెండాలను ఎగురవేశారు. తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్, పిడబ్ల్యుడి కార్యాలయాలపై ఇంజనీరింగ్ అధికారులు, అదే రీతిలో ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులు జెండాలను ఎగురవేశారు. 15వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చినరావూరు పార్కు వద్ద గల వాసిరెడ్డి మున్సిపల్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, సుబ్బారావు, గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు. తెనాలి శివాజీచౌక్, పోలీస్‌క్వార్టర్స్ వద్ద బిజెపి పట్టణ అధ్యక్షులు అడపా సంపత్‌రాయుడు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య

దినోత్సవ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బిజెపి నాయకులు గాజుల వెంకయ్య నాయుడు, బిట్ర కనకదుర్గ, హరికృష్ణ, సాయి గుప్త తదితరులు పాల్గొ న్నారు. జనసేన కార్యాలయంలో జనసేన, తెలుగుదేశం, బిజెపిల నాయకులు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన బహిరంగ సభలో తెనాలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడి బోయిన రాధిక అధ్యక్షత వహించి మాట్లాడుతూ స్వాతం త్ర్యం కోసం ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ నిరతులను కొనియాడుతూ అందరం కలిసి అమరవీరులు చూపించిన సన్మార్గంలో నడవాలి అన్నారు. అసిస్టెంట్ కమిషనర్, కోఆప్షన్ సభ్యులు,కౌన్సిలర్లు, మెంబర్లు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జెండాను ఎగురవేశారు.

తెనాలి మండలం, పెదరావూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో మిత్ర వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈదర వెంకట పూర్ణ చంద్ 10వ తరగతి విద్యార్థులకు లెదర్ ఫైల్స్, మిగతా తరగతుల వారికి వ్యాస పోటీలు, డ్రాయింగ్ పోటీలు ఏర్పాటు చేసి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. పాలడుగు రంగయ్య అన్నపూర్ణ ట్రస్ట్ వ్యవస్థాపకులు పాలడుగు అంజయ్య ట్రస్టు ప్రారంభమై 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా జిల్లాలోని 16 పాఠశాలలో 10వ తరగతిలో ఫస్ట్‌క్లాస్ వచ్చిన విద్యార్థులకు రూ.5వేలు నగదు బహుమతి ఇచ్చారు. ముఖ్య అతిథిగా మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ రాయపాటి శ్రీనివాస్ పాల్గొని జెండాను ఎగురవేసి వందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వెన్న సాంబశివరెడ్డి, సీతారామయ్య, అనంతలక్ష్మీనారాయణ, హరినాధ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ

కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సీనియర్ వైద్యులు డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. **జిల్లా టీడీపీ కార్యా లయంలో :** జిల్లా టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు బూర్ల

రామాంజనేయులు, నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ తదితరులు హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో పిల్లి మాణిక్యరావు, మద్దిరాల ఇమ్మానుయేల్, గుంటుపల్లి శేషగిరిరావు, కంచర్ల శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ శ్రీనివాస కన్వెన్షన్ ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : కుంచనపల్లి రోడ్డులో అపర్ణ అమరావతి-1 ఎదురు రోడ్డులోని శ్రీ ఫార్చ్యూన్ గ్రూప్ వారి శ్రీ శ్రీనివాస కన్వెన్షన్(ఫంక్షన్ హాల్) ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. కన్వెన్షన్ ప్రాంగణంలో వేద పండితుల ఆశీర్వాద వచనాలతో, మంగళవాయిద్యాల నడుమ కన్నుల పండువగా ప్రారంభోత్సవం జరిగింది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీ ఫార్చ్యూన్ గ్రూప్ ప్రతినిధి కొండా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆధునిక హంగులతో మూడు ఎకరాల విస్తీర్ణంలో ఒకేసారి మూడు వేల మంది అతిథులకు ఆతిథ్యం ఇచ్చే విధంగా ఈ కన్వెన్షన్‌ను నిర్మించామని అన్నారు. 150 కార్లు పార్కింగ్ చేసుకునే

సౌకర్యంతో పాటు, అధునాతన విద్యుత్ కాంతులతో, పచ్చని గార్డెన్‌తో రిసార్టును తలపిస్తుందన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీతో పాటు వాటర్ ఫౌంటైన్స్, చక్కటి ప్రశాంతమైన ఆహ్లాదకర వాతావరణంలో కన్వెన్షన్ హాల్ నిర్మించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్చ్యూన్ గ్రూప్ అధినేతలు కొండా ప్రతాపరెడ్డి, తమ్మా అనిల్ రెడ్డి, కొండా అశోక్ రెడ్డి, తమ్మా వీరారెడ్డి, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, స్థానికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలనాకుల ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-దాచేపల్లి: పంద్రాగస్టు సందర్భంగా సీపీఐ సీనియర్ నేత తెలనాకుల సత్యనారాయణ కుటుంబీకుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. మండలంలోని 11 ఉన్నత పాఠశాలల్లో గతేడాది పదో తరగతి

చదువుకున్న విద్యార్థుల్లో 68 మంది 500లకు పైగా మార్కులు సాధించారు. వారందరికీ నిఘంటువులు పంపిణీ చేశారు. 550 మార్కులకు పైగా సాధించిన 15 మందికి తలా రూ.500లు, 570 మార్కులకు పైగా సాధించిన నలుగురికి తలా రూ.వేయి చొప్పున నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, అభివృద్ధి కమిటీ సభ్యులు బుర్రి కృష్ణారెడ్డి, నాళం శింగరయ్య, కొమెర వెంకట్రావు, తెలనాకుల రామమూర్తి , తెలనాకుల కాశీ విశ్వనాధం, పెరుమాళ్ళ శివన్నారాయణ, వేముల వెంకటరెడ్డి , మందపాటి రమణారెడ్డి, బొజ్జా అంజి మేస్త్రీ, గొట్టం ఆంజనేయ రెడ్డి, కోట సోమమ్మ , కోలా రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీ లోని

సుమేధ హైస్కూల్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ కల్నల్ గద్దె వెంకట బదరీ శివ శంకర్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాస్ విచ్చేసి జండా వందనం చేశారు. మరో విశిష్ట అతిథిగా సజ్జా జనార్ధనరావు విచ్చేసి, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థినులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసి అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్స్, దేశభక్తి పాటలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సెయింట్ జోసఫ్స్ గర్ల్స్ హైస్కూల్‌లో..

స్థానిక సెయింట్ జోసఫ్స్ గర్ల్స్ హైస్కూల్ నందు గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి అయిన గుంటూరు సబ్ ట్రెజరీ ఆఫీసర్ బోడపాటి సుజాత ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా వందనం చేసి

హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి, నేటి యువత దేశ అభివృద్ధిలో భాగం కావాలని, విద్యార్థి దశ నుంచే దేశం పట్ల భక్తి, సేవాభావం అలవర్చుకోవాలని మన విద్య మన ఉన్నతికి కాంక్షించేదిగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్కూల్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

భాష్యం విద్యాసంస్థల్లో : భాష్యం విద్యాసంస్థలలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ భాష్యం మెయిన్ క్యాంపస్‌లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో నూతనంగా విద్యార్థి నాయకుల ప్రమాణస్వీకారోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమని వారి స్ఫూర్తిని విద్యార్థులు పుణికిపుచ్చుకుని గొప్పగా ఎదగాలని ఛైర్మన్ రామకృష్ణ కోరారు. భాష్యం బ్లూమ్స్ జెడ్ఓ వరలక్ష్మి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, కవిత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదేవిధంగా భాష్యం ఆర్టీసీ కాలనీ, ఎస్.వి.ఎన్. కాలనీ, సాంబశివపేట, పట్టాభిపురం, గోరంట్ల బాయ్స్, గరల్స్, భాష్యం మెడెక్స్, ఐబిటి క్యాంపస్లలో జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

బాసర కాన్సెప్ట్ స్కూల్‌లో : స్థానిక నల్ల పాడు రోడ్డు

నందు గల బాసర కాన్సెప్ట్ స్కూల్లో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్కూల్ ఛైర్మెన్ ఎస్.మురళీ మోహన్ రావు పాల్గొని జెండా వందనం గావించినారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. వ్యాస రచన పోటీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ప్రజ్ఞ స్కూల్‌లో : స్వాతంత్ర దినో త్సవం సంద ర్భంగా స్థానిక

నగరంపాలెంలోని ప్రజ్ఞా పాఠశాల నందు జాతీయ పతాకాన్ని ప్రజ్ఞా విద్యా సంస్థల కార్యదర్శి, కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ జెండా వందనం చేశారు. విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్న స్కూల్‌లో : స్థానిక రైలుపేట లోని కన్న ఇంగ్లీష్ మీడియం హైస్కూ ల్ నందు గురు

వారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కన్న విద్యాసంస్థల అధినేత కన్న మాస్టారు జెండావందనం చేసి, హాజరైన విద్యార్థినీవిద్యార్థులను ఉద్దేశించి దేశం కోసం మహనీయులు చేసిన త్యాగాలను వివరించారు.

పశ్చిమ నియోజకవర్గంలో : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆవిష్కరిం చడం జరిగింది. అదేవిధంగా

పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్,ఏ టి అగ్రహారం మెయిన్ రోడ్డు ఎస్‌కెబిఎం స్కూల్ నందు ముఖ్య అతిధిగా హాజరయ్యి జెండా ఎగుర వేయడం జరిగింది.

విశాలాంధ్ర

శ్రీ లక్ష్మికి సీపీఐ నేతల నివాళి

విశాలాంధ్ర-వినుకొండ: బుధవారం తెల్లవారుజామున అనారోగ్య కారణంగా మృతి చెందిన బీజేపీ ఇన్చార్జి యార్లగడ్డ లెనిన్ కుమార్ సతీమణి శ్రీలక్ష్మి పార్థివ దేహాన్ని గురువారం సీపీఐ నాయకులు సందర్శించి ఆమె పార్థివ దేహంపై పూలదండలు ఉంచి ఘన నివాళులర్పించారు. అలాగే లెనిన్ కుమార్‌ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గత 50 ఏళ్లుగా వినుకొండలోని యార్లగడ్డ కుటుంబాలతో సీపీఐతో ఉన్న సంబంధాలను పరిచయాలను ఈ సందర్భంగా వారు గుర్తుకు తెచ్చుకున్నారు. సందర్శించినవారిలో పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ సంగ్రపాటి సైదా, నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి యు.రాము, ఏఐటీయూసీ నాయకులు ఆర్.వందనం, సీపీఐ నాయకులు ఎ.పవన్ కుమార్, పి.వెంకటేశ్వర్లు, షేక్ కిషోర్, కే మల్లికార్జునరావు, సాంబయ్య, షేక్ మస్తాన్, సోమవరపు దావీదు, ధూపాటి మార్కు, టైలర్ సిలార్ సుబేదార్ యూనిస్ కోటేశ్వరరావు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

తహశీల్దార్ సునీత బాధ్యతలు

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల తహశీల్దార్‌గా ఐ.సునీత గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గురజాలలో డీఏవోగా పనిచేసిన ఐ.సునీత దుగ్గిరాలకి బదిలీపై వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు దళారులను ఆశ్రయించవద్దని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. తహశీల్దార్ సునీతను కార్యాలయ సిబ్బంది డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, వీఆర్వోలు సత్కరించారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: పారిశుద్ధ్య కార్మికులు సమాజంలో ఒక భాగమని వారిని గౌరవించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని మండలంలోని హౌస్‌గణేష్ గ్రామ సర్పంచ్ వేల్పుల వీరయ్య అన్నారు. గ్రామ సచివాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం గ్రామంలో వీధులను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామాభివృద్ధికి తోడ్పడుతూ కరోనా సమయంలో ప్రాణ త్యాగాలు చేసి పలు సేవలు అందించిన పారిశుద్ధ్యం కార్మికులను సర్పంచ్ చేతులు మీదుగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల అంకారావు, గంగయ్య, బుజ్జి, సచివాలయం సెక్రటరి వెంకటరావు, ఎలిమెంటరి పాఠశాల హెచ్ఎం హుస్సేన్, సర్పంచ్ కుమారుడు అంకారావు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

లాల్ జాన్ బాషా వర్ధంతి

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ పొలిట్ బ్యూరో మాజీ సభ్యులు లాల్ జాన్ బాషా 11వ వర్ధంతి కార్యక్రమంను మంగళగిరి పట్టణ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నిర్వహించారు. నాయకులు లాల్ జాన్ బాషా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని మాట్లాడుతూ లాల్ జాన్ బాషా పార్లమెంట్ సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా ఉభయ సభల్లో మైనార్టీల సమస్యలపై జాతీయ స్థాయిలో తన వాణిని వినిపించి, వారి అభ్యున్నతికి విశేషంగా కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల

విశాలాంధ్ర-నరసరావుపేట: స్థానిక కోడెల శివప్రసాద్ క్రీడా ప్రాంగణం వేదికగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనంతో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. పోలీస్, ఎన్సీసీ దళాల గౌరవ వందనం స్వీకరించి.. జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాసరావులతో కలిసి ప్రత్యేక వాహనంలో క్రీడా ప్రాంగణం పరిశీలనలో పాల్గొన్నారు. పరిశీలన తర్వాత వేదిక మీద నుంచి జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ప్రత్యేకంగా ఆహ్వానించిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. 43 మంది జిల్లా స్థాయి అధికారులు, 225 మంది ఇతర అధికారులు కలిపి మొత్తం 268 మంది ఉద్యోగులు మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు. చివరిగా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి తిరిగి జాతీయ గీతంతో వేడుకలకు ముగింపు పలికారు. ఈ వేడుకలలో ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో వినాయకం, అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

వికసిత ఆంధ్రప్రదేశ్ సాకారమే సీఎం స్వప్నం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ప్రజలు ఎన్నో కష్టనష్టాలు, శ్రమకోర్చి తిరిగి సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ఫలంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలిపేలా వికసిత ఆంధ్రప్రదేశ్ సాకారమే సీఎం చంద్రబాబు స్వప్నం అని శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మరో ప్రత్యేకత కూడా ఉందని, అయిదేళ్ల నిరంకుశ పాలనపై ప్రజా విజయమే ఆ ప్రత్యేకత అన్నారాయన. గురువారం పట్టణంలో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రి, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా, చదువుకున్న విద్యావంతులందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్‌ను కచ్చితంగా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, పేదరిక నిర్మూలన కోసం సీఎం చంద్రబాబు ఎన్నో చర్యలు చేపడుతున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నక్యాంటీన్లు ప్రారంభించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొనిజేటి నాగ శ్రీను రాయల్, బిజెపి జిల్లా నాయకులు మేడం రమేష్, మండల తహసిల్దార్ సురేష్ నాయక్, ఎంఈఓ జబ్రూలాఖాన్, పట్టణ ఇనిస్పెక్టర్ కత్తి స్వర్ణలత,అధికారులు, టిడిపి జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమీర్ రెడ్డికి ప్రశంసాపత్రం అందజేత

విశాలాంధ్ర-దుర్గి: మండల వ్యవసాయాధికారి వై.అమీర్ రెడ్డిని ప్రభుత్వం ఉత్తమ వ్యవసాయాధికారి అవార్డుకు ఎంపిక చేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రం నర్సరావుపేటలోని కోడెల శివప్రసాద్ మున్సిపల్ స్టేడియం నందు అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా అమీర్ రెడ్డి ప్రశంసా పత్రం అందుకున్నారు.

ఉగ్గిరాల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: టీడీపీ సీనియర్ నేత ఉగ్గిరాల సీతారామయ్య జన్మదిన వేడుకలు గురువారం గుంటూరు రూరల్ మండలంలోని ఏటుకూరు ఆదిత్య గార్డెన్‌లో ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్యఅతిథిగా తులసి సీడ్స్ అధినేత, తులసి రామచంద్ర ప్రభు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అశ్విని హాస్పిటల్ అధినేత డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణయ్య, టిడిపి నాయకులు చల్లా సాంబశివరావు, జిల్లాలోని వివిధ నియోజక వర్గాల నుండి ఎన్డీఏ కూటమి నేతలు బొకేలు, శాలువాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

జాతీయ జెండా ఆవిష్కరించిన రైతు సంఘం

విశాలాంధ్ర-తాడేపల్లి : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం పెనుమాకలోని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పెద్దిశెట్టి వీరాస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులు గుంటక సాంబిరెడ్డి, అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, దండ్లంపూడి లక్ష్మయ్య, ఉయ్యూరు లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పెద్దిశెట్టి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఈపూరు: ఈపూరు శాఖ గ్రంథాలయాధికారిగా పని చేస్తున్న జి.శ్రీనివాసరావు ఉత్తమ గ్రంథాలయా ధికారిగా గురువారం నరసరావుపేట పట్టణంలోని కోడెల శివప్రసాద్ జిల్లా క్రీడా ప్రాంగణం నందు జరిగిన 78వ స్వాతంత్రపు దినోత్సవ వేడుకలలో మంత్రి నాదెండ్ల మనోహర్, కలెక్టర్, మేజిస్ట్రేట్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ సభ్యత్వం గ్రంథాలయంలో వివిధ కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు గాను ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. అలాగే తన బాధ్యత ఇంకా పెరిగిందన్నారు

లోకేష్‌కు స్వాగతం పలికిన సాయికృష్ణ

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా గుంటూరు జిల్లా మంత్రిగా జెండా వందనం చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు పోలీస్ ప్యారేడ్ గ్రౌండ్‌కు జెండావందనం కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఐటి మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌కు గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

విరాళాల సొమ్ము అందజేసిన ఏఐటీయూసీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేరళలో ఇటీవల కాలంలో సంభవించిన వర్షాలు, వరదల కారణంగా వయనాడ్ జిల్లాలో జరిగినటువంటి ప్రాణ, ఆస్తి నష్టాల కారణంగా వేలాది కుటుంబాలు నిరాశ్రయులైన సందర్భంలో వారిని మానవతా దృక్పథంతో ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సమితి సేకరించిన రూ.24,500 విరాళాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తికి గురువారం ఏఐటీయూసీ నాయకులు అందజేశారు. వెలుగూరి స్పందిస్తూ ఏఐటీయూసీ గుంటూరు జిల్లా నాయకత్వం ప్రజలు, కార్మికులు సమస్యల్లో ఉన్నప్పుడు ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించడమే కాకుండా ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు మానవతా దృక్పథంతో ప్రజలకు సేవ చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ విధమైన సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, ఉపాధ్యక్షులు మంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు స్మరించుకోవాలి : మున్న

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్వాతంత్ర్య పోరాటంలో అమరవీరుల త్యాగాలను నేటి విద్యార్థి లోకానికి ప్రతి ఒక్కరూ తెలియజేసే విధంగా ముందుకు రావాలని జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్నా అన్నారు. గురువారం సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో డైరెక్టర్ మున్నా జెండా ఆవిష్కరణ చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల గురించి వివరించారు. మూడు రోజులుగా జైన్ హైస్కూల్లో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ తదితర పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. జైన్ హైస్కూల్ ప్రిన్సిపల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సై సుధీర్ కుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర- దుర్గి: పోలీసు స్టేషన్ ఎస్సైగా ఎల్ సుధీర్ కుమార్ గురు వారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం దుర్గి పీఎస్ ఖాళీగా ఉంది. దీంతో సాధారణ బదిలీల్లో భాగంగా తిరుపతి జిల్లా చిలకూరు పోలీసు స్టేషన్ నుంచి సుధీర్ కుమార్ కు దుర్గి పీఎస్ కు పోస్టింగ్ ఇచ్చారు.